**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19.07.2018.**

## పగటి సమయంలో ఇళ్ళల్లో దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన రూ.92 వేలు విలువ చేసే 39 గ్రాముల బంగారం స్వాధీనం***

విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.19.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజగోపాలా చారి వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడు కృష్ణా జిల్లా, కూచిపూడికి చెందిని 22 సం॥ల నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో పమిడిముక్కల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐలూరు గ్రామంలోని పగటిసమయంలో ఒక ఇంటిలో ప్రవేసించి ఇంటిలోని బంగారం దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.19.07.18న విజయవాడ, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజగోపాలా చారి వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి, **అతని వద్ద నుండి రూ.92 వేలు విలువ చేసే 39 గ్రాముల బంగారం** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--